www.prajasakti.com

# ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

# నిరుద్యోగ భూతంతో సతమతం

## 'దేశ ఆర్థిక పరిస్థితి- మన భవిష్యత్' సదస్సులో పరకాల ప్రభాకర్

సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలవుతుందని, ఆకలి, అసమానతలు, ఆదాయ ఆర్జనలో అట్టడుగున నిలిచిం దని ప్రముఖ సామాజిక, ఆర్థిక, రాజకీ య విశ్లేషకులు పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని ఐఎంఎ హాలులో ప్రముఖ వైద్యుని పు ణులు డాక్టర్ సి.ఓబుల్‌రెడ్డి అధ్య క్షతన 'దేశ ఆర్థిక పరి స్థితి... మనభవిష్యత్' పేరిట నిర్వ హించిన సద స్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగి ంచారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఇటీ వల దేశీ యరైల్వే 35 వేల ఖాళీల నోటిఫికేషన్‌కు 1.25 కోట్ల మంది దరఖాస్తు చేసు కోవడం నిరు ద్యోగం తీవ్రతకు అద్దం పడుతో ందన్నారు. భారత్‌లో 83 శాతం నిరు ద్యోగం ఉందని, వీరిలో 68 శాతం మంది చదువుకున్న నిరుద్యో గులు న్నారని తెలిపారు. ఈలెక్కన నిరుద్యోగ రేటు 24 శాతంతో సతమత మవు తోం దని చెప్పారు. పొరుగున ఉన్న బంగ్లా దేశ్‌లో 12 శాతం, జపాన్‌లో ఆరు శాతం, కొరియాలో మూడు శాతం నిరు ద్యోగులను కలిగి ఉందని చెప్పారు. ఇటీ వల పాలస్తీనా-ఇజ్రాయెల్ యుద్ధం లో పాలస్తీని యన్ల ఉద్యోగాలను ఇజ్రా యెల్ తొలగించిందని, పాలస్తీ నియన్ ఉద్యో గుల స్థానంలో భారత్ లోని హర్యానా, యుపి, ఎంపి, రాజస్తాన్ రాష్ట్రాల్లో ఉద్యోగాల భర్తీ సెంటర్లలో నిరుద్యోగులు బారులు తీరారని తెలి పారు. ఇటీవల ఉక్రెయిన్ నుంచి పాత బస్తీలో ఓ యువకుని మృత దేహం వచ్చిందని, దీనిపై ఆరా తీస్తే ఇటీవల ఉక్రె యిన్ యుద్ధం లో రష్యా భారత్‌లో చేపట్టిన రిక్రూ ట్‌మెంట్‌లో వెళ్లిన యు వకుని మృత దేహమని తేలిందని చెప్పారు. ఇటు వంటి ఘటనల్ని పరిశీ లిస్తే నిరుద్యోగ సమస్యతో భారత్ సతమ తమవుతోందని చెప్పారు. జి20 సమా వేశాల అనంతరం ప్రధాని 83 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున పిడిఎస్ పంపిణీ చేస్తామని ప్రకటించడం విస్మయాన్ని కలి గించిందని తెలిపారు. అనంతరం ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 140వ స్థానంలో అట్టడుగున నిలిచిందన్నారు. జి20 సమావేశాల నినాదమైన వసుధైన కుటుంబ స్లోగన్‌లో మణిపూర్ రాష్ట్రానికి చోటు లేదని ఎద్దేవా చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజె పి పాలకులు దేశానికి నాయకత్వం వహిస్తే దేశం

2లో

హాజరైన ప్రముఖులు

### యువతకు

# ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

యువగళం బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**- 'అన్నమయ్య' బాధితులకు న్యాయం చేస్తాం**
**- రాజంపేటలో టిడిపి జెండాను రెపరెపలాడిస్తాం**
**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామనిటిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన యువగళం బహిరంగ సభలో నారా లోకేష్ యువతతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతతో ముఖాముఖి కార్యక్రమంలో ద్వారా లోకేష్ పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ యువతో మాట్లాడేందుకే రాజంపేటకు వచ్చానని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి అడ్డగోలు విధానాల వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు సైతం ఇతర ప్రాంతాలకు తరలి యువత నిరుద్యోగులుగా మిగిలారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హత్య రాజకీయాలకు దూరంగా ఉంటుందని, యువత కూడా అలాంటి రాజకీయాలను ప్రోత్సహించరాదని వైసిపి పాలకుల వలన రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల వెనకబడిందని, ఇసుకాసురుల ధనదాహానికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి వందల కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను తాము అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానం

2లో

# కార్మికులపై ఒత్తిడి దారుణం

సమావేశంలో మాట్లాడుతున్న సుంకర రవి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఎండ తీవ్రతకు పని చేయాలంటే మున్సిపల్ డ్రైవర్లు విలవిలలాడుతున్నారని, అధికారులు మాత్రం పని చేయాల్సిందే అంటూ ఒత్తిడి చేయడం దారుణమని మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు సుంకర రవి, జిల్లా కమిటీ సభ్యులు కంచుపాటి తిరుపాల్ అన్నారు. శని వారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎంతగా ఉన్నా, పారిశు ధ్య కార్మికులు ఎండ దెబ్బకు అనారోగ్యం పాలవుతున్నా, డ్రైవర్లు, లోడర్లు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నా టన్నులు, టన్నులు చెత్త తోలాల్సిందే అంటూ కడప నగరపాలక సంస్థ అధికారులు క్లాప్ ఆటో, లోడర్స్, డ్రైవర్స్ ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నగరపాలక అధికారులు ఒక గంట కూడా అనుమతి ఇవ్వకుండా మండు టెండలో సైతం పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా విపత్తుల శాఖ వారు ఎండ తీవ్రత ఎక్కువ ఉందనే ప్రజలు ఎవరు కూడా అత్య వసరమైతే తప్ప బయట తిరగ వద్దు అని చెబుతుంటే ఈ నగర పాలకసంస్థ అధికారులు మాత్రం మధ్యాహ్నం మూడు గంటలకు రావాల్సిందే.. పని చేయాల్సిందే ఒక నియంత పరి పాలన చేస్తున్నారని చెప్పారు. కమిషనర్ పేరు చెప్పి అధి కారులు కొంతమంది కార్మి కులను భయభ్రాంతులకు గురి ిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. ఎండాకాలం పూర్తయ్యే వరకు ఉదయం 5:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒంటి పూట పనిని కల్పించాలని కోరారు. లేని పక్షాన విధులు బహిష్కరించి మా నిరసన తెలియజేస్తుమని హెచ్చరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు దోపిడీ

- ప్రజలకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేని దుస్థితి
- వైసిపికి మళ్లీ ఓటేస్తే అభివృద్ధి శూన్యం
- ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

మాసాపేట సర్కిల్‌లో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ప్రభుత్వ భూములను వైసిపి ముఖ్య నాయకులు ముఠాగా ఏర్పడి దోచేశారని, ప్రజలకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని, ఇలా ంటి వారికి మళ్ళీ ఓటేస్తే అభివృద్ధి శూన్య మేనని పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల అన్నారు. శనివారం కడప నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వైసిపికి అధికారం ఇస్తే అక్రమాలకు వినియో గించుకుందని విమర్శించారు. డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, మల్లికార్జున రెడ్డి, మే యర్ సురేష్ బాబు, ఎంఎల్‌ఎ రవీంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వ భూములు దోచేశారని తెలిపారు. ఈనాటికీ కడప అభివృద్ధి అంటే వైఎస్ఆరే అని అన్నారు. కడపలో వైసిపి చేసిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. కనీసం మంచినీళ్ళు ఇవ్వలేని దుస్థితిలో వైసిపి పాలకులు ఉన్నారని విమర్శించారు. వైసిపి, టిడిపి, బిజెపికి తొత్తులుగా, బాని సలుగా మారాయని విమర్శించారు. బిజెపి దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టి ఆ మంటల్లో చలికా చుకుంటుందని ఆరో పించారు. ముస్లిము లకు వైఎస్ రాజశే ఖర్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు తెచ్చారని, ఇప్పుడు బిజెపి వాటిని రద్దు చేయాలని చూస్తుందని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లు అని కామెంట్స్ చేస్తుందని చెప్పారు. వెనుకబడిన ముస్లిము కుటుం బాలకు ఇచ్చే రిజర్వేషన్లు మతపరం ఎలా అవుతాయని ప్రశ్నించారు. బిజెపి

2లో

## నిరుద్యోగ భూతంతో ..

**(మొదటిపేజీ తరువాయి)** అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. భారత్‌లో అసమా నతల విలయంలో కొట్టు మిట్టాడుతో ందని చెప్పారు. ఒక శాతం మంది దగ్గర ఉన్న ఆస్తులు 44 శాతం, 22 శాతం ఆదాయం, ఒక శాతం దగ్గర పో గుపడి ఉందని తెలిపారు. అమెరికా అక్రమ వలసదారుల్లో భారతీయులే 93 వేల మందితో అగ్రస్థానంలో ఉన్నట్లు అమెరికన్ రికార్డులు చెబుతున్నాయని, ఇందులో 23 వేల మంది వైబ్రంట్ గుజ రాతీయులే ఉన్నారని ఎత్తి చూపించారు. దేశంలో 53 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగ నల్ల చట్టాలను 147 మంది ఎంపీలను సస్పెండ్ చేసి ఆమో దించడం ప్రజాస్వామ్య పాలన ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇంతటితో ఆగకుండా రైతులను దేశద్రోహులని, ఖలీస్థా నీయులని ఆరో పించడం దారుణమన్నారు. హర్యానా ఎన్నికలొస్తే నల్ల చట్టాలను ఎవరు చెప్పకుండా ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారని, ఎన్ని కలు పోగానే మళ్లీ ప్రవేశపెట్టారని, ఎవరు ఉపసంహరించమన్నా రని, ఎవరు ప్రవేశపెట్టమన్నారో తెలియడం లేదని విమర్శించారు. సమాజంలో కులాల, మతాల మధ్య విద్వేషాగ్నుల్ని రెచ్చగొట్టి దేశా న్ని అతలాకుతలం చేస్తున్నారన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్లు ప్రపంచంలో ఎక్కడా లేని అతిపెద్ద కుంభకోణమని ఆరోపించారు. అంతకు ముందు ఎకనమిక్ రీసెర్చ్ స్టూడెంట్ మల్లె భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ ఐదవ ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదిగిందని పేర్కొనడంలో డొల్లతనాన్ని ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో ఎపి సిటీజన్ ఫోరం కో-కన్వీనర్ లక్ష్మీరాజా, వైద్యులు రాజావెంగల్‌రెడ్డి, సునీత, సుద ర్శన్‌రెడ్డి, శివరాం, లెనిన్‌ప్రసాద్, కుమారస్వామిరెడ్డి, రామ్మోహన్, శ్రీనివాసులరెడ్డి, మనోహర్, లక్ష్మీదేవమ్మ, పెద్దఎత్తున మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు.

## చరిత్ర పురావస్తు శాఖ పరిశోధకుడికి డాక్టరేట్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

యోగి వేమన విశ్వవిద్యాలయం చరిత్ర, పురావస్తు శాఖ పరిశోధక విద్యార్థి పి.నగేష్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య పర్యవేక్షణలో 'అనంతపురం జిల్లాలో రాక్ ఆర్ట్'పై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. వైవీయూ విసి ప్రొఫెసర్ చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకు నియమితులైన పరిశోధకుల బృందం పి.నగేష్ సమర్పించిన థీసిస్‌ను అధ్యయనం చేసి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ నిర్ణయించారు. ఆ మేరకు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర రెడ్డి పరిశోధకుడు నాగేష్‌కు డాక్టరేట్ నోటిఫికేషన్ ప్రకటించారు. నగేష్ రాసిన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ గ్రహీతను విసి సుధాకర్, రిజిస్టర్ ఆచార్య వై.పి. వెంక

# FORMAT C-1

**Declaration about Criminal Cases**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of Candidate : **SHAIK ALLABAKASH** ✦✦ Son of **SHAIK IMAM SAB**, aged 55 years, resident of **DOOR No. 65/66, NAYAB SAB STREET, RAYACHOTI - 516269 - ANNAMAYYA DISTRICT, ANDHRA PRADESH**

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS PARTY**

Name of Election : **A.P. LEGISLATIVE ASSEMBLY**

✦ Name of Constituency : **128 - RAYACHOTY ASSEMBLY**

I **SHAIK ALLABAKASH** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| SL. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for Criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & Date(s) of order(s) | Description of Offence (s) & Punishment imposed |
| 1. | Addl. Junior Civil Judge Madanapalle Rajampet | C.C.No. 404/2022 Prosecution pending | 232, 506 IPC filed a case against Lorry Owner for threating to him | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2. | Principal Civil Judge and J.M.F.C. Chintamani | C.C.No. 623/2017 Prosecution pending | 379 IPC Lorry owner given his Lorry Owner given his lorry to another person for lease. the lease but holder sold goods did not paid amount to goods Owner. | NOT APPLICABLE | NOT APPLICABLE |

✦ In the case of election to Council of States or election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

Note : (i) Details should be given separately for each case in separate rows.

(ii) The matter in newspapers should be in font size of atleast 12.

**Sd/- SHAIK ALLABAKASH**

**MLA CONTESTING CANDIDATE, 128 - RAYACHOTY AC (AP)**

## ప్రభుత్వ భూములు ..

**(మొదటిపేజీ తరువాయి)** ఇలాంటి కామెంట్స్ చేస్తుంటే జగన్ ఒక్కరోజు కూడా ప్రశ్నించక పోవడం దుర్మార్గమన్నారు. మణిపూర్‌లో క్రిస్టియన్ల ఊచకోత జరుగుతుంటే నోరు విప్పలేదని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చట్టాలు చేస్తుంటే జగన్, బాబు మౌనం వహించారు తప్పితే నోరు విప్పలేదని వాపోయారు. సిఎఎ, ఎన్ఆర్‌సి చట్టాలు తెచ్చి బిజెపి ముస్లిముల మధ్య చిచ్చు పెడుతుందని తెలిపారు. ముస్లిములను వేరేలా చూపించే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా వైఎస్ఆర్ వారసుడు ఒక్క నాడు స్పందించలేదని చెప్పారు. చంద్ర బాబు, జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరిలో ఎవరికి ఓటు వేసినా బిజెపికి వేసినట్లేనని పేర్కొన్నారు. కాం గ్రెస్ అధి కారంలో వస్తేనే ముస్లిములకు భద్రత ఉం టుందని పేర్కొన్నారు. 10 ఏళ్లుగా రాష్ట్రాన్ని బాబు ,జగన్ సర్వ నాశనం చేశారని తెలిపారు. అభివృద్ధిలో 25 ఏళ్లు వెనక్కి నెట్టారని విమ ర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు, రాజ ధాని లేదు, మద్యంలో తప్పా అభివృద్ధి ఎక్కడా లేదు అన్నారు. కడప ఎంపీగా మళ్ళీ అవినాష్ రెడ్డికే జగన్ టికెట్ ఇచ్చారని, వివేకాను, అవి నాష్ హత్య చేయించినట్లు సిబిఐ దగ్గర అన్ని ఆధారాలున్నాయని పేర్కొన్నారు. జగన్ తన పదవి అడ్డుపెట్టి మరి కాపా డుతున్నారని తెలి పారు. అరెస్టు కానివ్వకుండా చూస్తున్నారని చెప్పారు. నిందితుడికి మళ్ళీ పట్టం కట్టాలని చూ స్తున్నారని పేర్కొన్నారు. చట్టసభలో నిందితులు అడుగు పెట్టకూడదనే తాను పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. కడప ఎంపీగా తనను గెలిపిం చాలని కోరారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా వేదిక అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. వైసిపి, టిడిపి, జనసేన, బిజెపిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ ఎంపీగా షర్మిలాను, ఎమ్మెల్యేగా తనను గెలిపి ంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సేవ చేసే ందుకు వస్తు న్నామని పేర్కొన్నారు. . నగరంలో మంచినీటి స్థానంలో మురుగునీరు వస్తున్నాయని పేర్కొ న్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్య దర్శి వెంకటశివ, నాయకులు అలీ ఖాన్, సలావుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి..

**(మొదటిపేజీ తరువాయి)** ప్రారంభిస్తామని తెలిపారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై నేరుగా వారి కష్టనష్టాలు తెలుసుకున్నానని, రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో కుల, మత, వర్గ, ప్రాంత బేదాలు చూపకుండా అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని, ప్రజలకు సమన్యాయం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం కొనసాగిస్తూనే అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. రాజంపేట నియోజకవర్గంలో యువతతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకే వచ్చానని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, రాజంపేట నియోజకవర్గంలోనూ టిడిపి జెండా రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట నియోజకవర్గ యువతకు తాము అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, సుగువాసి ప్రసాద్ బాబు, టి.లక్ష్మీనారాయణ, నాగోతు రమేష్ నాయుడు, వేమన సతీష్, గన్నె సుబ్బనసయ్య, సుబ్రహ్మణ్యం నాయుడు, పోలీ శివకుమార్ పాల్గొన్నారు.

## ఎంఎస్‌సి పరీక్ష ఫలితాలు విడుదల

**కడప అర్బన్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌సి 1,3,5,7 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర్ రెడ్డితో కలిసి తన ఛాంబర్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, ఎర్త్ సైన్స్ పరీక్షలు జనవరిలో జరిగాయని తెలిపారు. ఎర్త్ సైన్స్ మొదటి సెమిస్టర్‌లో 86.67 శాతం, మూడో సెమిస్టర్, 5వ సెమిస్టర్, 7వ సెమిస్టర్‌లలో వంద శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఎంఎస్‌సి బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ ఫలితాల్లో మొదటి సెమిస్టర్‌లో 92, మూడు, ఐదు సెమిస్టర్లలో వంద శాతం, 7వ సెమిస్టర్ లో 82.35 శాతం ఫలితాలు వచ్చాయన్నారు.

**Format C-1**

**(For Candidate to publish in Newspapers, TV)**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **E V SURESH BABU alias E L V SURESH BABU,** D.No. 16/302, Nadimpalli, Proddatur.

Name of Political Party : **JAATHIA CHETHI VRUTHULA IKYA VEDIKA PARTY**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF A.P. GENERAL ELECTION - 2024**

Name of Constituency : 132 - Proddatur Assembly Constituency

I, E V Suresh Babu alias E L V Suresh Babu, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| S.No. | (A) Pending Criminal cases | | | |
|---|---|---|---|---|
| | Name of Court | Case No and Dated | Status of Case(s) | Section (s) of acts concerned and brief description of offence(s) |
| 1 | 2-IV Addl. District Judge, Tirupathi | FIR No. 29/ 2019, Women P.S. Tirupathi SC. Spl. 56/2021 | Charge Sheet filed and consider-ation of charges | 498A, 506, 3,4 DPA, 3(1) SC ST POA Act. Abused the complainant in the name of caste and lived her in the parent's house by demanding additional dowry. |

(B) Details about cases of conviction for criminal offences

| S. No. | Name of Court& date(s) of Order(s) | Description of Offence(s)& Punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**E V SURESH BABU alias ELV SURESH BABU, S/o E.V.Nagaseshaiah**
**D.No. 16/302, Nadimpalli, Proddatur.**

## కర్ణాటక మద్యం స్వాధీనం

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

కర్ణాటక మద్యం తరలిస్తున్న నిందితులను శనివారం బి.కొత్తకోట పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ ఉత్తర్వుల మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి.రెడ్డప్ప నాయక్ సిబ్బందితో కలిసి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా రాగా వారి వద్ద ఉన్న సంచిలో కర్ణాటకకు చెందిన రూ.960విలువ చేసే నాకౌట్ స్ట్రాంగ్ హైపంచ్ బీర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇంద్రమ్మ కాలనీ, బురకాయలకోట గ్రామపంచాయతీ, ములకల చెరువు మండలానికి చెందిన గోపాల చారి, రహీం, మహమ్మద్ రఫీ అనే ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

### 20 మద్యం బాటిళ్లు..

**గాలివీడు :** మండల పరిధిలోని ఇందుకూరివాళ్లపల్లి చెక్‌పోస్టు వద్ద శనివారం 20 మద్యం బాటిళ్లు కలిగిన భయ్యారెడ్డిగారిపల్లి కొర్లకుంటకు చెందిన కాపు భాస్కర్‌రెడ్డి అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు.

## జాతీయ స్థాయి కథల పోటీలకు ఆహ్వానం

**గుర్రంకొండ :** జాతీయ స్థాయి కథల పోటీలను కీ.శే.మలిశెట్టి సీతారామ్ స్మారకార్థం ఔత్సాహిక రచయితల నుంచి కథలను మలిశెట్టి ట్రస్ట్ అధ్యక్షులు శ్యాంప్రసాద్ ఆహ్వానిస్తున్నట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుమతి పొందిన కథలతో పాటు మరి కొన్ని ఎంపిక చేసిన ఉత్తమ కథలతో 'కథా ప్రపంచం 2024' పుస్తకం ప్రచురించబడుతుందని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు అందిస్తారని అన్నారు. గతంలో మలిశెట్టి సీతారాం స్మారక కథల పోటీలకు కథలు పంపిన వారు, బహుమతులు పొందిన వారు కూడా ప్రస్తుత కథల పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. కథలను కేవలం msreducationalsociety@gmail.com ఇ-మెయిల్ ద్వారా మాత్రమే జూన్ 30లోగా పంపించాలని సూచించారు.

## ఓటరు స్లిప్పులు పంపిణీ

**గాలివీడు :** బిఎల్ఒలల ద్వారా ప్రతి ఓటరుకు ఇంటివద్దకు వెళ్లి ఓటరు స్లిప్పు లను పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలో 17 గ్రామాలలోని 42 పోలింగ్ బూత్‌లో 39, 925 ఓట్లు కలవని అందులో పురు షులు 19 వేల752 మంది, స్రీలు 20వేల 173 మంది ఓటర్లు ఉనానరని వీరందరికీ స్లిప్పులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 13న జరిగే సార్వాత్రిక ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## పతి గెలుపు కోసం సతి ప్రచారం

**రామసముద్రం :** మండల కేంద్రంలో సర్పంచ్ జి.కవితవిజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా సతీమణి గుల్‌నాజ్‌బేగం భర్త గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమర్‌గౌడ్, మండల మాజీ అధ్యక్షులు క్రిష్ణంరాజుయాదవ్, మాజీ జడ్‌పిటిసి శివశంకర్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు బాలాజీ, మండల మైనారిటీ ప్రెసిడెంట్ వాహిద్, నాగరాజ, మండల యుత్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జయ్‌కుమార్‌పాల్గొన్నారు.

## రెడ్లను ఓటు అడిగే హక్కు పెద్దిరెడ్డికి లేదు

**ప్రజాశక్తి-నిమ్మనపల్లె**

రెడ్డి సామాజిక వర్గాలను ఓటు అడిగే హక్కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి లేదని రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్ అన్నారు. శనివారం నిమ్మనపల్లి మండలం, వెంగంవారిపల్లె పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున మదనపల్లెలో రెడ్డి సామాజిక వర్గంతో ఆత్మీయ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేయవద్దని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే అభివృద్ధి చెందారని అన్నారు. గతంలో గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసే పనులను రెడ్డి సామాజిక వర్గీయులు పూర్తి చేసి గౌరవంగా ఉండే వారని, అందుకు భిన్నంగా నేడు గ్రామాలలో చిన్న రోడ్డు వేయాలన్న మంత్రికి సంబంధించిన వాహనాలే కనపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రఫీ, మైనార్టీ నాయకులు ఖాసింఖాన్ పాల్గొన్నారు.

## మొన్న వైసిపి..నిన్న టిడిపి కండువా

**కలకడ :** మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లికి చెందిన కొంతమంది టిడిపి నుంచి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో శుక్రవారం వైసిపి కండువా కప్పుకున్నారు. తిరిగి శనివారం ఉదయం పీలేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలోటిడిపిలో చేరారు. రాజకీయ లబ్ధి కోసం, ఓటర్లు ఆర్థికంగా ఎదగడానికి పలువురు నాయకులు ఇటు, అటు పార్టీలు మారుతున్నారని అన్నారు.

## శ్రీకాంత్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

**గాలివీడు :** రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డితోనే సాధ్యమని మాజీ సింగల్ విండో అధ్యక్షులు పొట్ల వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం నూడివీడులో నారాయణరెడ్డి స్వగ్రామంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డికి నమ్మకద్రోహం చేయడంతోనే తాము వైసిపిలో చేరామని అన్నారు. మదనపల్లె, రాజంపేటను జిల్లాలు చేస్తాను అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు మాయమాటలు ఎవరు నమ్మరని అన్నారు. సిఎం జగన్ విద్యా, వైద్యం కు పెద్దపీట వేశారని, వైసిపి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు అయితే మరింత అభివృద్ధి జరగుతుందని అన్నారు. సమా వేశంలో వైసిపి నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

**పుల్లంపేట :** మండల పరిధిలోని రామాపురం పంచాయతీలో అడ్వకేట్ నాయక్, పెంచల్ నాయుడు, శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి చేశాం మరోసారి ఆదరించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి మరల సిఎం అయితేనే సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

---

**IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT, KADAPA**

**I.P.No. 62 /2023**

1. Buthuru Neelakanta Reddy
2. Charugundla Jagan
3. Gajjala Roshi Reddy
4. Goukanapalli Madhu Sudhan Reddy
5. Kona Eswara Reddy
6. Katikareddy Peddda Anki Reddy
7. Onteddu Sarada
8. Onteddu Amarendra Natha Reddy
9. Onteddu Saraswathi
10. Ponnathota Nirmaladevi
11. Ponnathota Venkata Ramana Reddy
12. Singam Naramma
13. Yadiki Anki Reddy
14. Yallamreddy Ramalingeswara Reddy
15. Duddekunta Venkatasubba Reddy died rep. by his legal representative, Duddekunta Chennamma.

**...Petitioners**

**Vs**

1. Maduru China Obula Reddy, S/o M. Balanarapa Reddy @ Bala Narayana Reddy, aged about 50 Years, Hindu, agriculture, residing at Maddulapaya village, Simhadripuram Mandal, YSR Kadapa District.Mobile No. 9441723315.
2. Pedda somappagari Vasudeva Reddy S/o. Late. Naga Linga Reddy, aged about 71 years, Hindu, Duddekunta Village, Lingala Mandal, YSR District, Mobile No. 8790793178.

**...Respondents**

**NOTICE**

Whereas the petitioners filed the creditor insolvency petition before the Hon'ble Additional senior civil Judge, Kadapa Vide IP.NO. 62 of 2023 and the same is posted for the your appearance on 10-05-2024, all of you hereby directed to appear before the Hon'ble court at 10:30 A.M in person or through your counsel or advocate, otherwise the petition may be decided in your absence.

**//By Order of the Court//**

**R.CHANDRA OBULA REDDY**
**Advocate for the petitioner**

---

**మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప**

**O.S.No. 1088/2022**

Canara Bank [erstwhile Syndicate Bank], Represented by its Branch Manager, Erstwhile SME Branch, Now merged into NGO Colony Branch, Kadapa. **...వాది**

**Vs**

Sonu Computers & Accessories, represented its Proprietor Shaik Haseena, W/o K.Hari Prasad, aged 32 years, residing at D.No.70/186-14, Dasthagiripeta, Alankhanpalli, Kadapa City, Shop at D.No.21/632-3 Upstairs, Opp: Old Municipal Office, Kadapa City & District. **...ప్రతివాది**

**1వ ప్రతివాదికి దావా సమన్లు**

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై దావా మీ హాజరు కొరకు 07.05.2024వ తేదీన ఉదయం గం.10.30ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

**//By Order of the Court//**

**కె.వెంకటసుబ్బయ్య, B.A., B.L.**
వాది తరపు న్యాయవాది,
సెల్: 9704890225.

---

**మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప**

**O.S.No. 168/2023**

Canara Bank, Represented by its Branch Manager, Main Branch-1, Sankarapuram, Kadapa City & District. **...పిటిషనర్/వాది**

**Vs**

G.V.Nagarjuna Reddy, S/o G.V.Narayana Reddy, Hindu, aged about 31 years, Business, residing at D.No.1/29, R.S.Kondapuram, Pottipadu, Kadapa District.

**...రెస్పాండెంట్స్ నెం.2/ప్రతివాది నెం.2**

**NOTICE TO RESPONDENT NO.2/ DEFENDANT NO.2**

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై దావా మీ హాజరు కొరకు 08.05.2024వ తేదీన ఉదయం గం.10.30ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

**//By Order of the Court//**

**కె.వెంకటసుబ్బయ్య, B.A., B.L.**
వాది తరపు న్యాయవాది,
సెల్: 9704890225.

---

**FORMAT C-1**

**(for candidate to publish in Newspaper, TV)**

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

| | |
|---|---|
| Name and Address of candidate | : Alle Prabhavathi W/o Alle Bala Nagi Reddy Door No. 3/82, Dhannawada Village, Mylavaram Mandal, Vaddirala PO, YSR District, Andhra Pradesh |
| Name of political party | : **INDIPENDENT** |
| Name of Election | : Legislative Assembly Elections (MLA) |
| *Name of Constituency | : JAMMALAMADUGU (131) |

I, Alle Prabhavathi, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**A) Pending Criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | PS Mylavaram, YSR District (SC/ST Court – Cum IV Additional District Judge, Kadapa.) | FIR No. 88/2022 ; Pending | Trail | Sections 342, 506, 354(B), 324 r/w 34 I.P.C. and Sections 3(1), (e), (r), (s) of SC, ST (POA) Act, 2015 Complainants allege that they belong to SC/ST community, and they were restrained/ confined and beaten with wooden sticks suspecting that they had stolen plastic items from one Mafira's factory premises while being abused in the name of their caste in vulgar language. |

(B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of Court and date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

## కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

### - పీలేరు కాంగ్రెస్ అభ్యర్థి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

ద్విచక్రవాహనం రిపేరు చేస్తూ, పిండి ఆడిస్తూ సోమశేఖర్‌రెడ్డి ప్రచారం

**ప్రజాశక్తి-వాల్మీకిపురం**

ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఇంటింటికి పర్యటించిన ఆయన కరపత్రాలను పంపిణీ చేసి, ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన తర్వాత అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే పట్టణంలో ఓ స్కూటర్ మెకానిక్ షాపులో ద్విచక్రవాహనాన్ని రిపేరు చేస్తూ, పిండి మిషన్‌లో పిండి ఆడిస్తూ ఓటర్లను అభ్యర్థిం చారు. కార్యక్రమంలో నాయకులు రహంతుల్లా, శ్రీకాంత్, అనిల్, శ్రీవర్ధన్, మల్లికా పాల్గొన్నారు.

## జగన్ మళ్లీ సిఎం కావడం ఖాయం :'చింతల'

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**ప్రజాశక్తి-కలకడ**

వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రి కావడం ఖాయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రకోటపల్లి పంచాయతీ పాపిరెడ్డి గారిపల్లి, సింగం ఒడ్డుపల్లి, గొల్లపల్లి గ్రామాలలో గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వైసిపిని ఆదరించాలని అభ్యర్థించారు. తనను ఎమ్మెల్యేగా, మిథున్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవిరవికుమార్, జడ్పిటిసి హారిక, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ మోహన్ రాజనాయుడు, ప్రదీప్ కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైసిపిలో చేరిక

**ప్రజాశక్తి-రైల్వేకోడూరు**

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీల కతీతంగా చేస్తున్న సంక్షేమ, అభివృద్ధికి ఆకర్షితులై రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట లక్ష్మిగారిపల్లి అరుంధతివాడలో సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసిపిలోకి చేరారు. కె.బుడుగుంటపల్లె పంచాయతీలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజరెడ్డి ఆధ్వర్యంలో బండారు శీను, పసుపులేటి చిన్న, మహేంద్ర, సాంబయ్య, వెంకటేష్, ప్రసాద్, నవీన్, లక్ష్మయ్య, నాగరాజుతో పాటు 45 కుటుంబాలు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, స్థానిక నాయకులు అంబటి మురళి, ఆధాం సాహెబ్, నందగోపాల్, మహేష్, నగరిపాటి కోటేశ్వర, ఈశ్వరయ్య, నాగరాజు, వెంకటయ్య, సిద్దయ్య, మనెయ్య,బాబు, సంటి శంకరయ్య పాల్గొన్నారు.

వైసిపి కండువా వేస్తున్న శ్రీనివాసులు

## టిడిపిలోకి పలు కుటుంబాలు

**ప్రజాశక్తి - కొండాపురం**

మండలంలోని బుక్కపట్నం, దబ్బుడుపల్లి గ్రామాలకు చెందిన పలు కుటుంబాలు ఎన్‌డిఎ కూటమిలో చేరారు. ఎన్‌డిఎ కూటమి టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టపడి బాగా పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామని వారు తెలిపారు. ఎన్‌డిఎ కూటమిలో చేరిన వారు రామాంజులరెడ్డి, హనుమంత రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వెంకటయ్య, నాగయ్య, ఓబులరెడ్డి, సుబ్బరాయుడు, సిమాన్, అజరయ్య, దొబ్బుడుపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ కుమార్, పెద్ద బాదుల్లా, ఆంజనేయులు ఉన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రాగానే రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.టెక్ రవి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని బస్టాండ్ సమీపంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి అధికారంలోకి రాగానే పాత ఇన్సూరెన్స్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్నారు. రైతులకు పరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. బిందు, తుంపర సేద్యానికి 90 శాతం సబ్సిడీతో రైతులకు విరివిగా పరికరాలను అందిస్తామన్నారు. సింహాద్రిపురానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు శశిభూషణ్‌రెడ్డి, అజ్జుగుట్ట రఘునాథరెడ్డి, మారెడ్డి భరత్‌రెడ్డి, జోగిరెడ్డి, డాక్టర్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆది నుంచి కుటుంబ సభ్యులే మిన్న!

జిల్లాలో వారసత్వ రాజకీయాలకు పెట్టింది పేరు. పాతతరం నుంచి ప్రస్తుత తరం వరకు రాజకీయాలను గమనించినా మనకు ఇలాంటి వారసత్వ రాజకీయాలు కనిపిస్తాయి. పాతతరం నుంచి నేటి వరకు తండ్రీకొడుకుల, తండ్రీకూతుర్ల, భార్యాభర్తల, అన్నదమ్ముల, అక్కాతమ్ముడు, గురుశిష్యుల సంబంధాలున్న వారు అధికంగా ఉన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ మనకు ఏదో ఒక సంబంధంతో రాజకీయ నాయకులు సంబంధాలు కలిగిఉన్నారు. రైల్వేకోడూరు నుంచి కుటుంబ రాజకీయాలను గమనిస్తే అక్కడ 1968లో జరిగిన ఉప ఎన్నికలో మాజీ ఎమ్మెల్యే గుండి వెంకటేశ్వరప్రసాద్ తండ్రి గుంటి శ్రీరాములు కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత 1972లో కూడా ఆయన గెలుపొందారు. 1983లో తెలుగుదేశం ఆవిర్భావంతో శ్రీరాములు ఓటమి చెందారు. 1999లో రాజకీయ అరంగ్రేటం చేసిన గుంటి ప్రసాద్ ఓడిపోగా 2004 ఎన్నికల్లో విజయం సాధించారు. ప్రస్తుతం గుంటి ప్రసాద్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాజంపేటలో 1962లో కొండూరు మారారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. ఆయన నుంచి రాజకీయ వారసత్వాన్ని 1974లో ఆయన సతీమణి ప్రభావతమ్మ స్వీకరించారు. ఆ సంవత్సరంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. ఆ తర్వాత 1978, 1983, విజయం సాధించారు. 1989లో తన తమ్ముడు కె.మదన్‌మోహన్‌రెడ్డితో ఆమె పోటీ పడి ఓడిపోయారు. 1999లో ప్రభావతమ్మ పోటీ చేసి ఓడిపోగా 2004లో విజయం సాధించారు. ఇప్పుడు ఆమె ప్రాతినిథ్యం వహిస్తున్న పెనగలూరు మండలం ఇప్పుడు రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గంలో చేరిపోయింది. ఆమె భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిపోవడంతో 2009 రాజంపేట టికెట్‌ను ఆమె తిరిగి ఆశించగా తమ్ముడు మదన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆకేపాటి అమర్‌నాద్‌రెడ్డి పోటీ పడగా చివరికి ఆకేపాటికే టికెట్ దక్కింది. ఇక ఆమె రాజకీయ సన్యాసం స్వీకరించారు. రాయచోటిలో 1972లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మండిపల్లె నాగిరెడ్డి బరిలోకి దిగి ఓటమి చవిచూశారు. ఆ తర్వాత 1985, 90 సంవత్సరాల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఉన్న ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. 1992లో జరిగిన ఉప ఎన్నికల్లో నాగిరెడ్డికి కొడుకు వరుస అయ్యే మండిపల్లె నారాయణరెడ్డి విజయం సాధించారు. 1994లో కూడా ఆయన గెలుపొందారు. 1999లో మాత్రం ఓటమి చెందారు. 2004లో జరిగిన ఎన్నికల్లో మాత్రం నాగిరెడ్డి కుమారుడు టికెట్ ఆశించగా అప్పట్లో అతనికి ఎన్నికల్లో పోటీ చేసే వయస్సు లేకపోవడంతో కుమార్తె శ్రీలత పోటీ చేసి పాలకొండ్రాయుడు చేతిలో ఓటమి చెందారు. ప్రస్తుత ఎన్నికల్లో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి టిడిపి నుంచి బరిలో ఉన్నారు. లక్కిరెడ్డిపల్లెలో రెడ్డిప్పగారి, గడికోట కుటుంబాల మధ్యే రాజకీయ పోరాటం సాగేది. ఇప్పుడు కూడా సాగుతోంది. 1967, 72, 83, 85, 89 సంవత్సరాలలో మాజీ మంత్రి ఆర్.రాజగోపాల్‌రెడ్డి గెలుపొందారు. 1994లో ఆయన ఓడిపోయారు. రాజగోపాల్‌రెడ్డి వారసునిగా కుమారుడు రమేష్‌కుమార్‌రెడ్డి 1999లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009లో రాజంపేట పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. ఆయన సోదరుడు, ప్రస్తుత టిడిపి కడప జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి 2014లో కడప నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇక గడికోట వంశంలో 1962లో విశ్వనాథ్‌రెడ్డి, 1978లో రామసుబ్బారెడ్డి, 1994లో ద్వారకనాథ్‌రెడ్డి, 2004లో గడికోట మోహన్‌రెడ్డి విజయం సాధించారు. వీరందరూ దాయాదులే. ప్రస్తుతం లక్కిరెడ్డిపల్లె పునర్విభజనలో గల్లంతైంది. ఇప్పుడు ఇక్కడ ఉన్న నేతలంతా రాయచోటి నుంచి పోటీ చేస్తూ వస్తున్నారు. కడపలో 1955లో ఎస్.ఎం.రహంతుల్లా కాంగ్రెస్ తరపున గెలుపొందారు. 1967లో కూడా ఆయన విజయం సాధించారు. ఆతర్వాత రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తనయుడు అహ్మదుల్లా 2004, 2009లో పోటీ చేసిన విజయం సాధించారు. 1983లో టిడిపి తరపున పోటీ చేసి గెలుపొందిన రామమునిరెడ్డి 1989లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలుపొందిన కందుల శివానందరెడ్డిలు బావబామరుదులు. కందులపై పోటీ చేసి ఓడిపోయిన ముండ్లపల్లె వెంకట శివారెడ్డి కూడా ఆయనకు బావమరిదే. బద్వేలులో 1952లో వి.చిదానందం ఇండిపెండెంట్‌గా విజయం సాధించారు. 1962లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆయన వారసునిగా వి.శివరామకృష్ణయ్య 1978లో జనతా, 1989లో కాంగ్రెస్ పార్టీల తరపున విజయం సాధించారు. రాజకీయ కురువృద్దుడు బిజివేముల వీరారెడ్డి 1967, 72లో కాంగ్రెస్, 1983లో ఇండియన్ కాంగ్రెస్(జె), 1985, 94, 99లో తెలుగుదేశం పార్టీ తరపున విజయం సాధించారు. ఆయన వారసరాలుగా కుమార్తె కొనిరెడ్డి విజయమ్మ 2001లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు చేశారు. పాతతరం నాయకులు అందరూ రాజకీయ నిరుద్యోగులుగా మారారు. మైదుకూరులో 1967లో కాంగ్రెస్ తరపున శెట్టిపల్లె పెద్ద నాగిరెడ్డి విజయం సాధించగా, 1972లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన వారసునిగా తమ్ముని కుమారుడు రఘురామిరెడ్డి 1985, 1999, 2014లో విజయం సాధించారు. 1989, 94, 2004 సంవత్సరాల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 2014, 2019లో విజయం సాధించారు. ప్రస్తుతం బరిలో ఉన్నారు. ప్రొద్దుటూరులో వాసరత్వ రాజకీయాలు లేకపోయినా గురుశిష్యుల బంధాలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి, మల్లేల లింగారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి గురుశిష్యులుగా పేర్కొంటారు. ఒక సారి శివప్రసాద్‌రెడ్డి, మూడు సార్లు లింగారెడ్డిపై వరద పోటీ చేశారు. ఈ పోటీలో రెండు సార్లు వరద, ఒకసారి లింగారెడ్డి, మరొక సారి శివప్రసాద్‌రెడ్డి గెలుపొందారు. ప్రస్తుత ఎన్నికల్లో శిష్యులు ఇద్దరూ ప్రత్యర్థులుగా బరిలో ఉన్నారు. జమ్మలమడుగులో 1983, 85, 89లో పొన్నపురెడ్డి శివారెడ్డి తెలుగుదేశం తరపున గెలుపొందారు. ఆయన మరణం అనంతరం ఆయన అన్నకొడుకు పి.రామసుబ్బారెడ్డి 1994, 99లో విజయం సాధించారు. 1994, 99లో పోటీ చేసి ఓడిపోయిన సి.నారాయణరెడ్డి, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నదమ్ములు. ఆ తర్వాత 2004, 2009, 2014 ఎన్నికల్లో ఆది చేతిలో రామసుబ్బారెడ్డి ఓటమి చెందారు. 2019లో సుధీర్‌రెడ్డి విజయం సాధించారు. సుధీర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి గ్రూపులు ఏకమయ్యాయి. ప్రస్తుతం ఆది, సుధీర్‌రెడ్డి అసెంబ్లీ బరిలో నిలిచారు. కమలాపురంలో కూడా వారసత్వ రాజకీయాలు లేవని చెప్పవచ్చు. ఇక్కడ కూడా గురుశిష్యుల రాజకీయాలే నడుస్తున్నాయి. సీనియర్ నాయకుడు ఎం.వి.మైసూరారెడ్డికి మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, పుత్తా నరసింహారెడ్డి ఒకప్పుడు ప్రియశిష్యులుగా ఉండేవారు. ఆ తర్వాత వారందరూ విడిపోయారు. ఇక పులివెందులలో 1978, 83, 85, 99, 2004, 2009 సంవత్సరాల్లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. 1989, 94లో ఆయన తమ్ముడు వివేకానందరెడ్డి గెలుపొందారు. 1991లో జరిగిన ఉప ఎన్నికలో మాత్రం వైఎస్ చిన్నాన్న వై.ఎస్.పురుషోత్తంరెడ్డి విజయం సాధించారు. 2009 ఉప ఎన్నికలు, 2011, 2014, 2019 ఎన్నికల్లోనూ వైఎస్ కుటుంబ సభ్యులే విజయం సాధించారు. ప్రస్తుతం జరుగనున్న ఎన్నికల్లో వైఎస్ తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి మూడో సారి బరిలో నిలువనున్నారు. కమలాపురం, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో మినహాయిస్తే ప్రతి నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలు మనకు కనిపిస్తున్నాయి.

- కడప డెస్క్



## యువత ఓటుతో వైసిపికి బుద్ధి చెప్పాలి

### - టిడిపి వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

యువత ఓటుతో వైసిపికి బుద్ధి చెప్పాలని టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగర ంలోని బృందావన కాలనీలో తెలుగు యువత నగర అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లల్లో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే టిడిపి అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని చెప్పారు. కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవికి యువత ఓట్లు వేసి వేయించి మెజార్టీ గెలిపించాలని పిలు పునిచ్చారు. అధికారంలో వచ్చిన తర్వాత కడప నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. నగరంలో ఉన్న యువతకు కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో పరిశ్రమ ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. నగరం ఐదు సంవత్సరాలలో ఇటువంటి అభివృద్ధి జరగలేదని, కొంతమంది నగరాన్ని దోచుకుని వేల కోట్లు సంపాదించుకున్నారని విమర్శించారు. మంచినీటి సమస్య శాశ్వత

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్ని సౌకర్యాలతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని పేర్కొ న్నారు. చంద్రబాబు సహకారంతో నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి కడప పరిశీలకులు కుసుమకుమారి, నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, జనసేన జిల్లా నాయకులు తుంగ రమణయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జియావుద్దీన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సాయి, కళ్యాణ్ రాజు, చక్రి, సునీల్, వెంకట రమణ, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమలబ్ధి

### - రాయచోటి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి

**ప్రజాశక్తి-రాయచోటి**

జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ధి అందిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెమ్మాడపల్లె, దిగువ అబ్బవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, ఎంపిపి పల్లపు రాజమ్మ, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డి, తిరుపాల్ నాయుడు లతో కలిసి ప్రచారం నిర్వహించారు. పెమ్మాడపల్లె గ్రామంలోని ఎస్‌సి కాలనీ, పెమ్మాడపల్లె, గరుగుపల్లె లలోనూ, దిగువ అబ్బవరంలోనూ శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి పాలనలో జరిగిన మేలును ఆయన వివరించారు. మరింత మెరుగ్గా పాలన, సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందాలంటే జగన్‌ను మరోసారి సిఎంను చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర కన్వీనర్ కేశవరావు, వెంకట్రామిరెడ్డి, సుబ్రమణ్యం, మడితాటి రజనీకాంత్‌రెడ్డి, రెడ్డెయ్య, కోటకొండ వెంకటరమణ, ముద్దిశెట్టి రామాంజులు, ఆరమాటి సురేష్, పల్లపు శివయ్య, నరసింహులు, భాస్కర్,రామాంజులు, కోటకొండ పాపయ్య,

ప్రచారం నిర్వహిస్తున్న గడికోట శ్రీకాంత్‌రెడ్డి

వెంకటరమణ, ఆరమాటి విశ్వనాథ, జనార్ధన్, పాలు, కుంచపు ప్రసాద్, సుబ్బరాయుడు, రమణ, శ్రీను,బాలిరెడ్డి, రాజారెడ్డి,గోపాల్, అజయ్, భరత్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ రేడ్డి, ఇంద్రరెడ్డి, శివప్రసాద్, సుబ్బయ్య, పెద్దిరెడ్డి ఆశీష్‌రెడ్డి, చౌడం వెంకటప్రసాద్, ప్రకాష్, శ్రీనాధ్, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : 'మండిపల్లి'

**ప్రజాశక్తి-రామాపురం**

ఇంటింటి ప్రచారంలో రాంప్రసాద్‌రెడ్డి

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీలోని నందలూరు వాండ్లపల్లె, పొత్తూకురుపల్లె, దళి తవాడ, భయనేనిద శితవాడ, బండపల్లి వెంకటరెడ్డిగారిపల్లి, కుమ్మరపల్లి పంచాయతీలోని కొమ్మరపల్లి, నడిగడ్డపల్లి దూదేకులపల్లి, మిద్దెకాడపల్లి, దళితవాడ రెడ్డివారిపల్లి, చురుక వాండ్లపల్లి, మన్నేరు వాండ్లపల్లి, కురవపల్లి గ్రామాలలో శనివారం టిడిపి పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000లు, దీపం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం కింద రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, నందలూరి కరుణాకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వెంకట బసిరెడ్డి, ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, సూర్యకుమార్‌రెడ్డి, సహదేవరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఊరుగాయల బసిరెడ్డి పాల్గొన్నారు.

## విశ్వసనీయతగల నాయకుడు జగన్

**ప్రజాశక్తి - చక్రాయపేట**

ప్రజలకు ఏదైతే చెప్పామో వాటికి కట్టుబడి ఉండాలన్న విశ్వసనీయతగల నాయకుడు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మేకల వాండ్లపల్లె, నాగుల గట్టుపల్లెలలో సురభి సింగల్ విండో అధ్యక్షుడు సురేష్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ వేదమూర్తి, సురభి గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బూటకపు హామీలతో అధికారంలోకి రావాలని ఆలోచన గల నాయకుడు చంద్రబాబు అని తెలిపారు. విశ్వసనీయతను గుర్తించి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, మారెళ్లమడక సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, గండి పాలకమండలి సభ్యుడు రాసినేని మధు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సచివాలయ కన్వీనర్ కె రామచంద్ర, సురభి, మహదేవపల్లి సర్పంచులు శ్రీనివాసులు, ఊరిమిండి శ్రీనివాసులు, లోమడ జనార్ధన్‌రెడ్డి, పట్టెం ప్రతాప్, బ్రహ్మానందరెడ్డి, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోట్లదుర్తిలో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రచారంలో భూపేష్‌రెడ్డి, సురేష్ నాయుడు

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో కడప టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సిఎం సురేష్ నాయుడు, చదిపిరాళ్ల గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులు విజయం సాధించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన సాధ్యమవుతుందని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గం, కడప జిల్లాలోని కూటమి అభ్యర్థుల విజయంతో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఐదేళ్లుగా శంకుస్థాపనలకే పరిమితం చేసిన స్టీల్‌ప్లాంట్‌ను మళ్లీ గెలిపిస్తే రెండేళ్లకే పూర్తి చేస్తామంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని వైసిపిని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మైదుకూరు :** ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీ నాలుగో వార్డులోని రాయప్పగారి పల్లె, గోపిరెడ్డి పల్లె, షాపూర్ ప్రాంతాల్లో టిడిపి నాయకులు ప్రచారం చేశారు. పుట్టా ప్రజ్వల్ యాదవ్, టిడిపి సీనియర్ యువ నాయకులు కోనా సుబ్బారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధాకర్ యాదవ్‌ను, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ముడియం ప్రసాద్, బూత్ ఇన్‌ఛార్జి రాము పాల్గొన్నారు. **పలువురు టిడిపిలో చేరిక...కడప అర్బన్ :** టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి సమక్షంలో వైసిపికి చెందిన బండి ప్రతాప్, మాజీ కౌన్సిలర్ నెల్లూరు నిర్మల, సాంబయ్య, ఆనే నరసింహులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుబ్బరాయుడు, రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీలో చేరారు.

టిడిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న శ్రీనివాసరెడ్డి, మాధవి

## కాంగ్రెస్‌తోనే పేదలకు భవిష్యత్తు

**ప్రజాశక్తి - వేంపల్లె**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధృవకుమార్‌రెడ్డి, నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని బిడ్డాలమిట్ట, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో పులివెందుల ధృవకుమార్‌రెడ్డి, వివేకా నందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ధృవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మోడీ పెట్టిన బిల్లులకు జగన్ ప్రభుత్వం మద్దతు తెలిపిందన్నారు. కడప ఎంపీగా షర్మిల, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థినైనా తనను గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, శివ, వినయ్, బాలం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు :** పార్టీ ఆవిర్భావం నుండి దేశసౌభాగ్యానికే అహర్నిషలు పాటుపడిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ప్రొద్దుటూరు అభ్యర్థి షేక్ పూలమహ్మద్ నజీర్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులతో మట్లాడారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కడప పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

**చక్రాయపేట :** సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేయిస్తామని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి తండ్రి మూలంరెడ్డి రామానుజన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అనంతపురం-కడప సరిహద్దు గ్రామాలైన ఇసుకలోళ్లపల్లె, కాట్ల గంట్లవారి పల్లె, సిద్ధవాండ్ల పల్లె, దుద్దుకుంటూవారి పల్లె, అభ్యర్థి సొంత గ్రామమైన ముద్దప్పగారి పల్లె గ్రామాల్లో శనివారం వారు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు గ్యాస్, కరెంట్ బిల్లు, డీజిల్, పెట్రోల్, తదితర నిత్యావసర వస్తువులు ఏ ఒక్క రూపాయి కూడా పెంచిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. కడప పార్లమెంట్ అభ్యర్థి షర్మిలను, అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పులివెందుల నియోజవర్గం ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, భద్రప్ప, వేమయ్య, నాగరాజా, నాయకులు పాల్గొన్నారు

## ఇస్లాంపురంలో వైఎస్.భారతి ప్రచారం

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్థానిక ఇస్లాంపురంలో సిఎం సతీమణి వైఎస్ భారతి శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. సిఎం జగన్ చెప్పింది చేస్తారని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు అబద్ధాలు చెప్పి మోసం చేస్తున్నారని విమర్శించారు. జగన్ వెంటే జనం ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో గెలిచేది వైసిపి అని పేర్కొన్నారు. పులివెందులలో 2019లో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందన్నారు. గతంలో కూడా చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని గెలిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

## రాచమల్లును గెలిపించుకుందాం

**ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** పట్టణంలోని సంజీవ్ నగర్ ఎంఆర్‌పిఎస్ డివిజన్ కార్యాలయంలో 'జగన్ గెలుపే.. పేద వర్గాల గెలుపు' అనే నినాదంతో వైసిపికి మద్దతుగా ఎంఆర్‌పిఎస్ శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకుడు ఆర్‌ఎన్ రాజా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు వైసిపికి అండగా ఉన్నారన్నారు. 2014లో ఎన్నికల్లో చంద్రబాబు ఆనాడు డప్పు కొట్టి.. చెప్పు కుట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం ఆయన వర్గీకరణ ఊసే ఎత్తిన పాపాన పోలేదన్నారు. వర్గీకరణ కోసం ఉద్యమం చేసిన మాదిగలను అణిచివేసి వారిపై కేసులు పెట్టిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కడప జిల్లా ఇన్‌ఛార్జి అధ్యక్షులు అప్పాయిపల్లి గంగులయ్య, సీనియర్ నాయకులు నరసింహ, చెన్నమ్మ, ఓబులేసు, విజయ్, జగన్, రామాంజి, కనకరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

## అలా మాట్లాడడం సబబుకాదు

**మైదుకూరు :** కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ఇటీవల మైదుకూరులో చేసిన వ్యాఖ్యలను టిడిపి మైనారిటీ నాయకులు తప్పుపట్టారు. ఇందుకు స్పందిస్తూ మైదుకూరు టిడిపి కార్యాలయంలో మైదుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి వస్తే ముస్లింలు ప్రశాంతంగా ఉండలేరని హాఫీజ్‌ఖాన్ మాట్లాడడం సబబు కాదన్నారు. ఇలాంటి వ్యక్తులు మీ ఇంటి దగ్గరికి ఐదేళ్లలో ఎప్పుడైనా కనపడ్డారా.. మీకేమైనా అవసరాలు తీర్చారా.. ఇలాంటి వాళ్ల మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హసన్ బాషా, 103 బూత్ ఇన్‌ఛార్జి ఖాసింపీరా, అస్లాం, 12వ వార్డు ఇన్‌ఛార్జి అక్బర్, నియో జకవర్గ ఐటిడిపి ఇన్‌ఛార్జి నూర్‌బాషా, జియో అన్వర్, మహబూబ్ బాషా, ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఎపిజిబిలో కనీస వసతులు కల్పించాలి

**సింహాద్రిపురం :** సింహాద్రిపురం ఎపిజిబిలో కనీస వసతులు కల్పించాలని టిడిపి బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళియాదవ్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం రైతులు పంట రుణాల రెన్యువల్, డ్వాక్రా మహిళలు, పెన్షన్ లబ్ధిదారులు అధిక సంఖ్యలో బ్యాంకుకు వస్తున్నారన్నారు. అయితే బ్యాంకులో కనీసం తాగునీటి వసతి కల్పించకపోవడం దారుణమన్నారు. నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ ఉన్నతాధికారులను ఆయన కోరారు.

## ఎవరు మారినా అభివృద్ధిని మార్చలేరు : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

వార్డుల్లో ఎవరు మారినా అభివృద్ధిని మాత్రం మార్చలేరని ఎమ్మెల్యే రాచమల్లు అన్నారు. శనివారం నడింపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇప్పటి వరకు వైసిపిలో కొనసాగిన జయలింగారెడ్డి ఆయన సతీమణి 17వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ.. రెండు సార్లు జయలింగారెడ్డి పార్టీలు మారారన్నారు. గతంలో కూడా ఒకసారి వైసిపి నుండి టిడిపిలోకి వెళ్లారన్నారు. తమ పార్టీ జెండా సహకారంతో సరితను ఏకగ్రీవంగా కౌన్సి లర్‌గా గెలిపించుకున్నామన్నారు. సోదరికి సముచితస్థానాన్ని కల్పించి వార్డు అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఈ మూడేళ్లల్లో కౌన్సిల్ సమా వేశాల్లో వార్డు కౌన్సిలర్‌గా ఆమె చేపట్టిన అన్ని అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేశామన్నారు. ఇవన్నీ మరచి పార్టీ మారడం సమంజసం కాద న్నారు. నాయకులు పార్టీలు మారినా కార్యకర్తలు, అభిమానులు తమవెంటే ఉన్నారని, పార్టీ జెండాను వారే గెలిపిస్తారనే రాచమల్లు అశాభావాన్ని వ్యక్తం చేశారు.

## Format C-1

*(For Candidate to publish in news Papers, TV)*

**Declaration about criminal cases**

**(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)**

| | | |
|---|---|---|
| Name and address of candidate | : | **Nallari Kishan Kumar Reddy, S/o. Late Amaranadha Reddy, H.NO.3-4, Nagiripalle, H/o.Pathegada, Kalikiri Mandal, Annamayya District.** |
| Name of political party | : | **Telugu Desam Party** |
| Name of Election | : | **Andhra Pradesh Legislative Assembly Elections(APLA)- 2024** |
| Name of Constituency | : | **163 - Pileru** |

I, **Nallari Kishan Kumar Reddy, S/o.Late Amaranadha Redd**y (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| S.NO. | Name of court | Case No. and date | Status of Case( s) | Section (s) of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Not applicable since charge sheet not filed | Crime NO.79/2023 Mudivedu P.S., Annamayya District. | Under Investigation and Charge sheet not yet filed | Under Section 120-B, 147, 148, 153, 307, 115, 109, 323, 324, 506 r/w.149 IPC |
| 2 | Not applicable since charge sheet not filed | Crime NO.74/2023 Mudivedu P.S., Annamayya District. | Under Investigation and Charge sheet not yet filed | Under Section 307, 341, 352, 336, 506 IPC and Section 25(1-B)a Arms Act. |
| 3 | Not applicable since charge sheet not filed | Crime NO.72/2023, Piler P.S., Annamayya District | Under Investigation and Charge sheet not yet filed | Under Section 188 of IPC and Section 9 (B) (1) b Explosive Act. |
| 4 | Not applicable since charge sheet not filed | Crime NO.71/2023 Piler P.S., Annamayya District | Under Investigation and Charge sheet not yet filed | Under Section 188, 171-H of IPC |
| 5 | Not applicable since charge sheet not filed | Crime NO.539/2021, Piler P.S. Annamayya District. | Under Investigation and Charge sheet not yet filed | Under Section 143, 188, 341, 269, 270, r/w.149 of IPC, Sec. 3,4 of EDA Act. |
| 6 | Not applicable since charge sheet not filed | Crime NO.210/2020 Kalikiri P.S., Annamayya District. | Action was dropped by police | Under Section 151 of C.R.P.C. |
| 7 | Not applicable since charge sheet not filed | Crime NO.310/2020 Mudivedu P.S., Annamayya District. | Under Investigation and Charge sheet not yet filed | Under Section 151 C.R.P.C. |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.NO. | Name of court & date (s) of order (s) | Description of Offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes | Not Applicable | Not Applicable |

**Sd/- NALLARI KISHAN KUMAR REDDY**
**163-Pileru Assembly Constituency**

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తాం : సిఐ

**ప్రజాశక్తి - లింగాల**

ఈనెల 13న జరిగే ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనల జరక్కుండా ప్రశాంతంగా జరగాలని పులివెందుల సిఐ శంకర్‌రెడ్డి తెలిపారు. ఎస్‌పి ఆదే శాల మేరకు శనివారం మండల పరిధిలోని ఏ వన్ ఫ్యాక్షన్ గ్రామాలైన కోమనూతల, ము రారి చింతల, అంబకపల్లి గ్రామాల్లో పోలీసులు పర్యటించారు. ఈ సందర్భంగా సిఐ ఫ్యాక్షన్ నాయకులతో మాట్లాడుతూ ప్రశాంత వాతా వరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిపించడమే పోలీసుల సంకల్ప మన్నారు ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల లక్ష్యమని తెలిపారు. లింగాల ఎస్ఐ కృష్ణయ్య యాదవ్, సిబ్బంది పాల్గొ న్నారు.

## నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్యాన్స్ మాస్టర్ సూర్య, అమరావతి, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి చిన్నారులచే క్లాసికల్, జానపద, వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## విషప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాత్ర ఉందని ప్రతిపక్ష పార్టీలు విష ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాయని వైసిపి నేత రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. దుంపలగట్టులోని తన స్వగృహంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఎంపీ స్థానానికి జరిగే ఈ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం వైఎస్ అవినాష్‌కే ఉందన్నారు. వివేకా హత్య కేసులో అవినాష్ పాత్రపై ప్రజాభిప్రాయానికి ప్రతిపక్షాలు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. కార్యక్రమంలో కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, రెడ్యం నాగేశ్వర్‌రెడ్డి, ఇండ్ల వెంకట్‌రెడ్డి, మున్నెల్లి సుబ్బ రాయుడు పాల్గొన్నారు.

## 39 మంది వాలంటీర్లు రాజీనామా

**లింగాల :** మండలంలో శనివారం 39 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామాలను ఎంపిడిఒ జ్యోతిష్ణకు అందజేశారు. పెద్ద కుడాలలో ఏడు మంది, కోమనూతలలో ముగ్గురు, మురారి చింతలలో మరో ముగ్గురు, ఇప్పట్లలో ఏడు మంది, పార్నపల్లిలో 19 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు.

## అంధత్వాన్ని రూపుమాపండి..

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

నేత్ర దానానికి ప్రతి ఒక్కరూ సహకరించి.. అంధత్వాన్ని రూపుమాపాలని స్నేహిత అమృత హస్త సేవా సమితి అధ్యక్షుడు మూమ్మెల రాజు కోరారు. పట్టణంలోని పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన పెనుగొండ పెద్ద సుబ్బయ్య శనివారం మరణించడంతో ఆయన భార్య కొండమ్మ, కుమారులు వెంకటరమణ, వెంకటక్రిష్ణ, శ్రీనివాసులు నేత్రదానానికి అంగీకరిస్తూ రాజుకు సమా చారమిచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి ఇం టికెళ్లి పార్థివదేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి, సన్నిహితులు ఎవరైనా చనిపోతే నేత్రదానంపై అవగాహన కల్పించి 99665 09364 లేదా 70932 04537కు సమాచారం ఇవ్వాలన్నారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులకు సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపిలో చేరిన బొందలకుంట సర్పంచ్

**ప్రజాశక్తి - ముద్దనూరు**

బొందలకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ గాలెం మునీశ్వరి టిడిపిలో చేరారు. శుక్రవారం రాత్రి బొందలకుంటలో సర్పంచ్ నివాసం వద్ద ఎన్‌డిఎ కూటమి టిడిపి పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో సర్పంచ్ భర్త గాలెం బసయ్య ఆధ్వర్యంలో నడిపి సుబ్బరాయుడు, గంగరాజు, గంగయ్య, చిన్నసుబ్బరాయుడు, క్రిష్ణయ్య, మునిరాజా, నాగరాజు, సుబ్బరాయుడు, సుబ్బయ్య, మల్లేశ్వర్, రామాంజనేయులుతోపాటు పలు కుటుంబాలు చేరాయి. **కొత్తకొట్టాలలో మరికొందరు..** మండల కేంద్రంలోని కొత్తకొట్టాల వీధిలోని చెర్లోపల్లె బ్రదర్స్ నివాసం వద్ద శుక్రవారం రాత్రి భూపేష్‌రెడ్డి సమక్షంలో చెర్లోపల్లె శ్రీకాంత్ బాబు, గరుడాచలం, ఆది నరసింహులు ఆధ్వర్యంలో కొత్తకొట్టాలు, ఎస్వీ గిరి కాలనీకి చెందిన 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. మంటి ఆంజనేయులు, కొమ్ము రామకృష్ణ, నరసింహులు, శేఖర్, రాముడు, మారుతీ, ఆంజనేయులు, పర్లపాటి భాస్కర్, విజయ్, దర్శనం బాబుతోపాటు పలు కుటుంబాలు ఎన్‌డిఎ కూటమిలో చేరాయి.

**'పుట్టా' సమక్షంలో..**

**చాపాడు :** గుంతచియ్యపాడుకు చెందిన వైసిపి నాయకులు మెట్టుపల్లి సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి వారి అనుచరవర్గం మైదుకూరు నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి టిడిపిలోకి వలసలు పెరిగాయన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తప్పక విజయం సాధిస్తుదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి డి.గురివిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పులివెందుల రూరల్ :** స్థానిక గర్ల్స్ స్కూల్ ఏరియాలో నివాసముంటున్న మాజీ కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ మహిళ అధ్యక్షురాలు షేక్‌గౌసియా, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్‌మహబూబ్ బాషా, జెండమాను వీధి బాబాఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం గౌసియా ఇంట్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో ఆపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెతోపాటు షేక్‌ఆశా, మున్నీ, కాంతమ్మ, సునీత, ఫయాజ్, ఇర్ఫాన్ మరికొంతమంది టిడిపిలో చేరారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్‌ఖాసీంవలి, కదిరిగంగాధర్‌రెడ్డి, అజమతుల్లా, షేక్ సమద్, జనసేన ఉమర్, అక్రమ్ బాషా, బాబా, అమీర్‌బాషా, ఇస్మాయిల్, నాయకులు పాల్గొన్నారు

## టీకాతో ఆరోగ్య రక్ష

**- జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేష్‌కుమార్**

**ప్రజాశక్తి - చాపాడు**

మండలంలోని 0-16 సంవత్సరాల లోపు ఉండే చిన్నారులకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయాలని వైద్య సిబ్బందికి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేష్‌కుమార్ సూచించారు. శనివారం మండల పరిధిలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. బిడ్డ పుట్టిన వెంటనే బిసిజి, 45 రోజులకు మొదటి డోస్, 75 రోజులకు రెండో డోస్, 105 రోజులకు మూడవ డోస్, 9 నెలలకు మీజిల్స్, 16 నెలల నుండి 24 నెలల లోపల బూస్టర్ డోస్ వేయాలన్నారు. గర్భిణులకు ధనుర్వాతం రాకుండా ఇంజక్షన్స్ ఇవ్వాలన్నారు. గర్భిణులు వివిధ రకాల ఆహారం తీసుకోవాలని, మాములుకంటే పావు భాగం ఆహారం ఎక్కువ తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అంతకుముందు చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో రికార్డ్స్, రిజిస్టర్లు టీకాల గదిని, మందుల గదిని ఆయన తనిఖీ చేశారు. నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి, వైద్య సిబ్బందికి తగిన సూచలనలిచ్చారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్ కావ్య మాధురిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఓబులేసు, సిహెచ్ఒ మహాదేవ్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్స్ సరస్వతి, బాబురెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి కీర్తి, ఎఎన్ఎంఉల సుజాత, స్రవంతి, ఆశా కార్యకర్తలు పోతూలురమ్మ, పెద్ద ఓబుళమ్మ, వెంకటసుబ్బమ్మ, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో జెవివి నాయకులు

## 'టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పుసుల్తాన్' పుస్తకావిష్కరణ

**ప్రొద్దుటూరు :** జనవిజ్ఞాన వేదిక, మిత్రజ్యోతి సాహితీ సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 'టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్' అను ఆంగ్ల పుస్తకావిష్కరణ చేశారు. చరిత్రకారుడు సీనియర్ జర్నలిస్ట్ నశీర్ ఆహ్మద్ రాసిన ఈ పుస్తకాన్ని లాయర్ హరిత అధ్యక్షతన స్థానిక జెవివి కార్యాలయంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిదిగా దాదాహయాత్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ గొప్పవీరుడని, బ్రిటీష్ వలస పాలకుల ముందు లొంగక చివరి వరకు పోరాడిన ధీరుడని కొనియాడారు. ఈ కార ణంగా బ్రిటీషు వారు ఆయన చరిత్రను వక్రీకరించి రాశారని, దాని వల్ల టిప్పు సుల్తాన్ ఒక మతోన్మాది అనే అపోహ ప్రబలిందని తెలిపారు. జిల్లా రచయిత సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, జెవివి కార్యదర్శి రవిశంకర్, కవి మహమూద్, జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, బిసి సమాఖ్య ప్రధాన కార్యదర్శి వెంకకట రమణరాజు, ఆరవేటి చంద్ర శేఖర్‌రావు, విద్యార్థి నాయకులు నాగరాజు, పోలకల బాల భాస్కర్‌రెడ్డి, జెవివి నాయకులు మౌనిక, అక్షయ, తేజస్విని, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

**FORMAT C-1**
**(for candidate to publish in Newspaper, TV)**

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : PALLETI CHANDRA SEKHAR REDDY S/o PALLETI SOMAKONDA REDDY Door No. 3/166 – B, ESWARAMMA COLONY, KONDAPURAM, Y.S.R. DIST, 516444, ANDHRA PRADESH

Name of political party : Jaibhim Rao Bharat Party

Name of Election : Legislative Assembly Elections (MLA)

*Name of Constituency : JAMMALAMADUGU (131)

I, Palleti Chandra Sekhar Reddy, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**A) Pending Criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Pulivendula Police Station JFCM Pulivendula Accused – A4 | FIR No. 198/2022 PRC No. 5/2023 | Trail | Case was registered in Crime No. 198/2022 U/s. 323, 377, 376 – D, r/w 149 IPC & Sec. 18 (d) of the Transgender Persons (Protection of rights) Act, 2019 and registered the case and took up in investigation described in FIR copy, no information about the offence. |

(B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of Court and date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NA | NA | NA |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

# ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

**ప్రజాశక్తి-వీరబల్లి**

రాజంపేట అసెంబ్లీ ఇండియా కూటమి సిపిఐ అభ్యర్ధి బుక్కే విశ్వనాథ్ నాయక్‌ను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ప్రజనీకాన్ని కోరారు. శనివారం వీరబల్లిలో విశ్వనాథనాయక్ గెలుపునకు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినా టిడిపి, వైసిపి, జనసేన పార్టీ లు మద్దతివ్వడం దారుణం అన్నారు. విశాఖ ఉక్కును అమ్ముతున్నా, ప్రత్యేక హోదా దాటావేసిన, ప్రభుత్వ సంస్థలు అమ్ముతున్నారని అన్నారు. బసవన్న లాగా తల ఊపారని, కేసుల కోసం బిజెపికి బయపడి రాష్ట్రాభివృద్ధిని మరిచిపోయాయని అన్నారు. వచ్చేఎన్నికల్లో ప్రజాస్వామ్య పరిరక్షనే లక్ష్యంగా పనిచేస్తున్న ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని రాజంపేట అభివృద్ధికి పట్టం కట్టాలని సిపిఎం కోరు తుందని అన్నారు. వీరబల్లిలో బస్టాండ్ కూడలిలో కొత్త పేట, దళితవాడ, పిటావీధి, ఈడిగపల్లిలో విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, సిపిఎం సీనియర్ నాయకులు టి.హరిశర్మ, సిఐటియు నాయకులు వెంకటరమణ, గోవిందులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో సిపిఎం నాయకులు

## ఎస్ఎల్ఎన్ బస్సులో చెలరేగిన మంటలు

### - ప్రయాణికులకు తప్పిన ముప్పు

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

కదిరి నుంచి బెంగళూరుకు ప్రయాణికులతో వెళ్తున్న ఎస్ఎల్ఎన్ బస్సు బి.కొత్తకోట సమీపంలోని వర్రోళ్ళపల్లి చెక్ పోస్టు వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు భయ భ్రాంతులకు గురయ్యారు. డ్రైవర్ అప్రవ ుత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు, స్థానికులు మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. గత పది రోజుల నుంచి ఉష్ణోగ్రతలు అధికమవడంతో ఎండ వేడిమి తట్టుకోలేక ఈ ప్రమాదాలు సంభవిస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

మద్యం దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న చంద్రనాయక్

## మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

**ప్రజాశక్తి-వీరబల్లి**

మండలంలో ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ తన సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల అధికారి ఆదేశాల ఆదేశాల మేరకు శనివారం గువ్వల చెరువు, రాయచోటి, వీరబల్లి, సుండుపల్లి గ్రామాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సంబంధిత సిబ్బంది నడుచుకోవాలని సూచించామని చెప్పారు. మద్యం నియంత్రణ కోసం జిల్లాలోని చెక్ పోస్టు లను కూడా ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలి పారు. సంభందిత రిజిస్టర్‌ల ద్వారా నిల్వగల స్టాక్‌ను సిబ్బంది సహా యంతో నిశితంగా పరిశీలించామని అన్నారు.తనిఖీ లలో ఆయన వెంట డిటి జయసింహ, ఎక్సైజ్ సిఐ రామ కృష్ణ శాస్త్రి, ఎస్ఐ గాయత్రీ, జిఎస్‌టిఓ అధికారి హేమంత్‌కుమార్, సుధాకర్, విజయ్ రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులు తార్కికంగా ఆలోచించాలి : జెవివి

**ప్రజాశక్తి-రాయచోటి**

జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు తార్కికంగా ఆలోచించడం ద్వారా పరిష్కారం తెలుసుకోవడం సులభం అవుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సమివారం పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన వేసవినోద కార్యక్రమంలో భాగంగా పిల్లలకు తార్కికంగా ఆలోచించడం నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు వివరించారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం, సృజనాత్మక భావనలు అభివృద్ధికి ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు తార్కింగా ఆలోచించే ప్రశ్నలు ఇచ్చి, విద్యార్థులను ఆలోచింపజేసి, సమస్య పరిష్కార మార్గాలను రాబట్టారు. విద్యార్థులు ఉత్సాహపరిచే శారీరిక, మానసి కోల్లాసాన్ని కలిగించే ఆటలు ఆడించారు. జన విజ్ఞాన వేదిక నాయకులు రామయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ రకాల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వినోద శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెవివి నాయ కులు ప్రతాపరెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తుల స్వాహాకే భూ హక్కు చట్టం

**రాయచోటి :** దేశంలో 29 రాష్ట్రాలలో లేని భూహక్కుల చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండ చేసిందని, ప్రభుత్వం దీనిని రద్దు చేయకుంటే మరో బలమైన ఉద్యమాన్ని చేయవలసి వస్తుందని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి .రెడ్డయ్య పేర్కొన్నారు.శనివారం స్థానిక కోర్టు ఎదురుగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తేవాలనుకుంటే ఉన్న చట్టాల కంటే మెరుగైనదిగా ఉండాలిగానీ, వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం-22 ప్రజల ఆస్తులకు ఏమాత్రం భద్రత ఇవ్వదని వారన్నారు. ప్రజల ఆస్తులకు టైటిలింగ్ చట్టంతో శాశ్వత హక్కును కలిగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారికి శాశ్వతంగా ఆస్తులు దూరమయ్యే పరిస్థితులు ఈ చట్టంతో వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ార్యక్రమంలో బార్ సోసియే షన్ సహాయ కార్యదర్శి డి.నాగ ముని, న్యాయవాదులు రాజ్‌కుమార్‌రాజు,ఆనందకుమార్ ,చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమయున్‌బాషా, రెడ్డిబాషా, ఖుష్నుమ, ఉత్తేజ్‌కుమార్ పాల్గొన్నారు.

**FORMAT C-1**
**(for candidate to publish in Newspaper, TV)**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : MULALA CHIDAMBAR REDDY
**son of M. RAMAKRISHNA REDDY Aged 60 years, resident of 5/2, R.K.R. Nagar, Guttapalli, Sambepalli (M), ANNAMAYYA DISTRICT, ANDHRA PRADESH.

Name of Political Party : **INDIAN PRAJA CONGRESS PARTY**
(Independent candidate should write "Independent" here)

Name of Election : A.P. LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency : 128 – RAYACHOTY ASSEMBLY

I, **MULALA CHIDAMBAR REDDY** (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and Dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble Judicial First Class Magistrate Court, | C.C.No.37/ 2023 | Under Trial | U/Sec.420, 506 r/w. 34 IPC Cheating case |
| 2 | City Civil Court, Hall NO.61, Bangalore | S.C.856/2018 | Under Trial | U/Sec.448, 506B of IPC & 5,27 & 28 of Arms Act. House Trespass |
| 3 | Addl. Judicial First Class Magistrate Court, Rayachoty | C.C.No.654/ 2023 | Under Trial | U/Sec.353, 384, 342, 506 r/w. 34 IPC Extraction |

(B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of Court and date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- M. CHIDAMBAR REDDY**
**MLA CONTESTING CANDIDATE, 128- RAYACHOTY AC (AP)**